క్లుప్తంగా

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎన్నికల సెక్టార్‌ అధికారులు

పెద్దవడుగూరు: ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తాడిపత్రి నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ సెక్టార్‌ అధికారులు గురుప్రసాద్, నరేంద్రకుమార్, మల్లేశ్వరి, సురేష్‌నాయక్, రాముడు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పోలింగ్‌ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల కంటే పోలింగ్‌ శాతం పెరగడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ శేషారామ్‌సింగ్, ఇన్‌చార్జ్‌ ఎంపీడీఓ నాగేశ్వర శాస్త్రి, బీఎల్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



బీఎల్‌ఓలకు సూచనలిస్తున్న తహసీల్దార్‌

యాడికి: సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు, అనధికారులు సమన్వయంతో పని చేయాలని తహసీల్దార్‌ మోహన వల్లి సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్‌ కార్యాలయంలో బీఎల్‌ఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ఆనందబాబు ఆచారి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

హనుమద్‌ వాహనంపై వేంకటేశ్వరుడు



యల్లనూరు: మండల కేంద్రంలో లక్ష్మీ వేంకటేశ్వర స్వామికి శనివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా విజయ రాఘవన్, శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రికి హనుమద్‌ వాహనంపై వేంకటేశ్వరుడిని పురవీధుల్లో ఊరేగించారు. ఆదివారం స్వామి గరుడవాహనంపై కొలువుదీరనున్నారు.

ఘనంగా కల్యాణోత్సవం



శ్రీనివాస కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్‌: పట్టణంలోని సాయినగర్‌లో బలిజ సంఘం డెవలప్‌మెంట్‌ వెల్ఫేర్‌ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీకృష్ణదేవరాయ బలిజ కల్యాణ మండప ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కల్యాణోత్సవం కనుల పండువలా సాగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ఎన్‌.భవాని, తెలగ, బలిజ, కాపు జేఏసీ దక్షిణ భారత కన్వీనర్‌ దాసరి రాము, బలిజ సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు పూల రమణ, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, కోశాధికారి సంజీవ రాయుడు, గాజుల రవికుమార్, బలిజ సంఘం పెద్దలు, రాజకీయ, వ్యాపార ప్రముఖులు, టీటీడీ ఆగమ శాస్త్ర పండితుడు పరాంకుశం అనంత గోపాల కృష్ణమాచార్యుల బృందం పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

గుత్తి రూరల్‌: మండలంలోని బసినేపల్లి శివారులో శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని మక్కె ల నాగరాజు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఆయన ద్విచక్రవాహనంలో వెళ్తుండగా బసినేపల్లి శివారులో పత్తికొండ వైపు నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఎదురుగా వచ్చి ఢీకొంది. గాయపడిన అతడిని వెంటనే గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

జగన్‌ సార్‌.. ఆదుకోండి



గాయపడిన నవీన్‌బాబు

గుంతకల్లు: రోడ్డు ప్రమాదంలో ఆవిటివాడైన కుమారుడిని ఆదుకోవాలన్న తల్లిదండ్రుల ఆవేదన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి చేరింది. వివరాలు.. గుత్తి మండలం తొండపాడుకు చెందిన శ్రీదేవి, చంద్రశేఖర్‌ కుమారుడు పట్నేపల్లి నవీన్‌బాబు కియా పరిశ్రమంలో ఎలక్ట్రీషియన్‌గా చేసేవాడు. 2023 అక్టోబర్‌ 8న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. తల్లిదండ్రులు నవీన్‌కు కర్నూలులోని సత్యసాయి కార్పొరేట్‌ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించారు. కుడి చేయి తొలగించడంతోపాటు కుడి కాలుకు మూడు చోట్ల ఆపరేషన్‌ చేశారు. దాదాపు రూ.12 లక్షలు దాకా ఖర్చవడంతో రోడ్డున పడ్డామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఆదుకోవడంతోపాటు కుమారుడికి ఉద్యోగం ఇప్పించాలని వారు వేడుకున్నారు. వారి వెంట జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు గురుప్రసాద్‌ తదితరులున్నారు.

జగన్‌ వెంటే జనం!

ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు జనాలు పోటెత్తారు. జగన్‌ గ్రామాల్లోకి రాగానే జై జగన్‌ ...సీఎం...సీఎం అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. సీఎం వైఎస్‌ జగన్‌ చిరునవ్వుతో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పలు చోట్ల ఆయన ప్రసంగించారు. ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల అభ్యర్థులు వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇందుకు ప్రజలు 'మేమంతా సిద్ధం' అంటూ సంఘీభావం తెలిపారు.

- బస్సు యాత్రకు నీరాజనం
- జై జగన్‌ అంటూ హోరెత్తిన నినాదాలు



ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి



గార్లదిన్నె మండలం కల్లూరు వద్ద జన సందోహం

గుత్తి రూరల్‌: మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోకి అడుగుపెట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మండలంలోని బసినేపల్లి శివారులో జిల్లా సరిహద్దు వద్ద ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, పార్టీ జిల్లా నాయకులు సీఎంకు ఆహ్వానం పలికారు. బసినేపల్లి శివారులో సరిహద్దు వద్ద ఎమ్మెల్యే వైవీఆర్, గుంతకల్లు మున్సిపల్‌ చైర్‌ పర్సన్‌ భవాని, వైస్‌ చైర్‌పర్సన్‌ నైరుతిరెడ్డిని సీఎం జగన్‌ బస్సులోకి ఆహ్వానించారు. అనంతరం బస్సు యాత్ర గుత్తి వైపు సాగింది.

గుమ్మడి కాయలతో హారతులు

గుత్తి: బసినేపల్లిలోకి సీఎం వైఎస్‌ జగన్‌ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర శనివారం ప్రవేశించింది. బస్సుయాత్రకు అడుగడుగునా జన నీరాజనం పట్టారు. మహిళలు గుమ్మడి కాయలతో హారతులిచ్చారు. గ్రామంలోనే నాలుగు చోట్ల బస్సును ఆపి సీఎం జగన్‌ అభివాదం చేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంటకరామిరెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, శ్రీదేవి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్‌ బోయ గిరిజమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి చినబాబు, ఏడీసీసీ చైర్మన్‌ మానకింద లిఖిత, మాజీ చైర్మన్‌ వీరాంజనేయులు తదితరులు సీఎంకు స్వాగతం పలికారు. అందరికీ అభివాదం, నమస్కారం చేస్తూ జగన్‌ ముందుకు కదిలారు. బసినేపల్లి నుంచి గుత్తి ఆర్‌ఎస్‌ వరకూ బస్సులో నుంచే జగన్‌ జనాలకు అభివాదం, నమస్కారం చేస్తూ ముందుకు కదిలారు. గుత్తిలో ప్రభుత్వాస్పత్రి వద్ద నుంచి జగన్‌ బస్సు పైకి ఎక్కి అందరికీ అభివాదం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్‌ నాయకుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, మున్సిపల్‌ చైర్‌ పర్సన్‌ వన్నూర్‌బీ, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు కోనా మురళీధర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌ యాదవ్, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు మధుసూదన్‌ రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, బేడల వెంకటరాముడు, జిల్లా ఉపాధ్యక్షుడు సీవీ రంగారెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, పాటిల్‌ హనుమంత రెడ్డి, సంజీవ, హనుమంతు, జీఎం బాషా, కటిక అన్వర్, వెల్డింగ్‌ రవూఫ్, వరదరాజులు, వాల్మీకి శివ, ఫరూక్, నజీర్, ఫయాజ్, మున్సిపల్‌ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం

గార్లదిన్నె: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర గార్లదిన్నె మండలంలోని కల్లూరుకు శనివారం రాత్రి 7.42 గంటలకు చేరుకుంది. సీఎంకు శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరు సాంబశివారెడ్డి స్వాగతం పలికారు. శింగనమల నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. కల్లూరు జాతీయ రహదారికి ఇరువైపులా వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రోడ్లపైకి వచ్చి జై జగన్‌ అంటూ నినాదాలు చేశారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి బస్సు పైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

జనసంద్రమైన మిడుతూరు

పెద్దవడుగూరు: మండలంలోని మిడుతూరు గ్రామం వద్ద తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికారు. సాయంత్రం 6:30 గంటల సమయంలో మిడుతూరు గ్రామానికి మేమంతా సిద్ధం బస్సుయాత్ర చేరుకోవడంతో కార్యకర్తలు, అభిమానులు, ప్రజల్లో ఉత్తేజం రెట్టింపు కావడంతో జై జగన్‌ నినాదంతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. సీఎం జగన్‌ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బస్సులోకి ఎక్కారు. అనంతరం కార్యకర్తలకు అభినందనలు తెలిజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పులకించిన పామిడి

పామిడి: సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో పామిడి పులకించింది. సీఎం బస్సులో నుంచే దారిపొడవునా వేచి ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ కల్లూరు క్రాస్‌కు తరలివెళ్లారు. అంతకుముందు మార్గమధ్యంలో గజరాంపల్లి గ్రామం వద్ద ఆ గ్రామవాసి, మాజీ ఎంపీపీ జంగం లక్ష్మీదేవి భర్త జంగం పుల్లారెడ్డి యాదవ్‌కు సీఎం జగన్‌ స్వయంగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ నైరుతిరెడ్డి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

మా మద్దతు వీరాకే

శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టిప్పర్‌ డ్రైవర్‌ వీరాంజనేయులకే మా మద్దతు అంటు ప్రజలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్‌పర్సన్‌ ప్రమీల, శింగనమల మార్కెట్‌ యార్డు చైర్‌పర్సన్‌ భూమిరెడ్డి సునీతమ్మ, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి లలిత, జెడ్పీటీసీ సంధ్యారాణి, ఎంపీటీసీ నాగరత్న, పార్టీ మండల కన్వీనర్‌ నరేంద్ర రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్‌ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌ రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్‌ సుధాకర్‌ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్‌ రాష్ట్ర డైరెక్టర్‌ పరంధామ, ఎస్సీ సెల్‌ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, వివిధ మండలాల ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు , సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

బుక్కరాయసముద్రం: మండలంలోని వడియంపేట, బాట్లో కొత్తపల్లి గ్రామాల్లో జాతీయ రహదారిపై సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి గ్రామస్తులు, వైఎస్సార్‌ సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు గార్లదిన్నె నుంచి వడియంపేట గ్రామంలోకి రాగానే జై జగన్‌ అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. సీఎం వైఎస్‌ జగన్‌ చిరునవ్వుతో ప్రజలకు అభివాదం చేస్తూ అనంతపురానికి బయలుదేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌ సీపీ నాయకులు అనంత వెంకటరెడ్డి, నాగిరెడ్డి, అప్పిరెడ్డి, సుబ్బారెడ్డి, ఎర్రిస్వామి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్‌కు అభివాదం చేస్తున్న మహిళలు



గుత్తి మండలం బసినేపల్లి వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్‌



సీఎం జగన్‌ను చూసేందుకు వచ్చిన అభిమాన తరంగం



పామిడి మండలం గజరాంపల్లిలో సీఎం జగన్‌ సమక్షంలో పార్టీలోకి చేరుతున్న మాజీ ఎంపీపీ భర్త జంగం పుల్లారెడ్డి యాదవ్‌



పెద్దవడగూరు మండలం మిడుతూరు వద్ద కార్యకర్తలతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సీఎం చిత్రపటం చూపుతున్న అభిమానులు

ఎన్నికల వేళ జేసీ నీచ రాజకీయాలు



గన్నెవారిపల్లి కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, డాక్టర్‌ అనిల్‌కుమార్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- సంతలో పశువులు కొన్నట్లు నాయకులను కొంటున్నాడు
- జగనన్న సైన్యంతో వచ్చే ఎన్నికల్లో తాడిపత్రిలో విజయం సాధిస్తాం
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్‌: ఎన్నికల వేళ తాడిపత్రిలో జేసీ ప్రభాకర్‌రెడ్డి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజమెత్తారు. సంతలో పశువులను కొన్నట్లు రూ.5 లక్షలు, రూ.10 లక్షలకు ప్రలోభాలకు గురిచేసి వైఎస్సార్‌సీపీ నాయకులను కొంటున్నాడన్నారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో శనివారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌ సీపీని గెలిపించాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి జేసీ ప్రభాకర్‌రెడ్డి నీచ రాజకీయాలు పాల్పడుతున్నాడన్నారు. మనిషిని పశువులా కొనడం అనేది తాడిపత్రిలోనే చూస్తున్నానన్నారు. గతంలో జేసీ సోదరులు ప్రజలను ఓట్లు అడిగే పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈ రోజు నాయకులను కొంటున్నారన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి స్క్రాబ్‌ కొనుగోలు దొంగ.. అందుకే రాజకీయాల్లో కూడా ఆయన స్క్రాబ్‌నే కొనుగోలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాదే అన్నారు. ప్రతి లబ్ధిదారుడూ జగనన్నపై కృతజ్ఞతా భావంతో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో జగనన్న సైన్యంతోనే తాడిపత్రిలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్‌ అనిల్‌కుమార్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్‌ డైరెక్టర్‌ రాజు, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ, పార్టీ మండల కన్వీనర్‌ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, ప్రదీప్‌రెడ్డి, గడం పరమేష్, ప్రభాకర్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, ప్రభాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రి మండలంలోని గన్నెవారిపల్లి కాలనీకి చెందిన దాదాపు 20 కుటుంబాలు శనివారం వైఎస్సార్‌ సీపీలో చేరాయి. కాలనీలోని పార్టీ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత గన్నెవారిపల్లిలో తాగునీటి కష్టాలు తీర్చారని, సీసీరోడ్లు తోపాటు వీదిలైట్లు ఏర్పాటు చేసి కాలనీ సమస్యలు పరిష్కరించారన్నారు. అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. హరినాథ్‌రెడ్డి, బాషా, బాలాజీ, బాబా, గౌస్‌ తోపాటు మరో 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.

ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే



ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డితో కలసి అభివాదం తెలుపుతున్న పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్‌: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే పెద్దారెడ్డి బస్సులో ప్రయాణించి ప్రజలకు అభివాదం తెలిపారు. బస్సుయాత్రలో భాగంగా శనివారం రాత్రి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి తాడిపత్రి నియోజక వర్గంలోని విడుతూరు బైపాస్‌ వద్దకు చేరుకున్నారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డిని చూసిన వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి బస్సులోకి రావాలని పిలిచారు. పెద్దారెడ్డి బస్సులోకి వెళ్లగానే.. ముఖ్యమంత్రి పక్కన కుర్చోపెట్టుకుని ఆయన చేత ప్రజలకు అభివాదం చేయించారు.

ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తాం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీని ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని అనంత సాగర్‌ కాలనీ, విజయ నగర్‌ కాలనీల్లో ఉదయం 8 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు రాగానే కాలనీ వాసులు, వైఎస్సార్‌ సీపీ నాయకులు టపాసులు పేలుస్తూ పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అనంత సాగర్‌ కాలనీ, విజయ నగర్‌ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. నిరుపేద దళిత బిడ్డనైన తనను వచ్చే ఎన్నికలల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం నగరానికి సమీపంలోని విజయనగర్‌ కాలనీ, అనంత సాగర్‌ కాలనీల్లో దుకాణాలు, హోటళ్ల వద్ద ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మరోసారి సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్‌ అంకే నరేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, ఆలూరు రమణారెడ్డి, సర్పంచ్‌ పార్వతి, ఉప సర్పంచ్‌ వరలక్ష్మి, ఎంపీటీసీ రాజేశ్వరి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ బయపరెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్‌ నారాయణస్వామి, ముత్యాల శీన, ముసలన్న, శ్రీనివాస రెడ్డి, కాటమయ్య, సాకే లక్ష్మీనారాయణ, చంద్రమోహన్, ఎర్రినాగప్ప, బుల్లే రాజా, గంగరాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

నేడు 'మన ఊరికి మన వీరా'

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్‌ నరేంద్రరెడ్డి శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 7.30 గంటలకు మండలంలోని ముకుందాపురం, యర్రగుంట్ల, కేకే తండా, కొట్టాలపల్లి, కమలాపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారం చేస్తారన్నారు. అలాగే రాత్రికి కమలాపురంలో పల్లె నిద్ర చేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలి



ఓటు అడుగుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్‌: వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని భగత్‌సింగ్‌ నగర్‌లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల వల్ల ప్రజల సంక్షేమం మెరుగు పడిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి వైఎస్‌ జగన్‌హన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. టీడీపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. తాడిపత్రిలో శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నా, అభివృద్ధి జరగాలన్నా ఎమ్మెల్యే పెద్దారెడ్డితోనే సాధ్యమన్నారు.

ఘనంగా 'రన్‌ ఫర్‌ జీసస్‌' ర్యాలీ



గుంతకల్లులో రన్‌ ఫర్‌ జీసస్‌ ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం



గుత్తిలో రన్‌ ఫర్‌ జీసస్‌ కార్యక్రమం నిర్వహిస్తున్న పాస్టర్లు, క్రైస్తవులు

గుంతకల్లు రూరల్‌: ఏసుక్రీస్తు పునరుద్ధాన పండుగను పురస్కరించుకుని శనివారం యునైటెడ్‌ క్రిస్టియన్‌ వెల్‌ఫేర్‌ ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలో రన్‌ ఫర్‌ జీసస్‌ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి నుంచి ర్యాలీ ప్రారంభించి ఎస్‌పీజీ చర్చికి చేరుకున్నారు. కార్యక్రమంలో యునైటెడ్‌ క్రిస్టియన్‌ వెల్‌ఫేర్‌ ఫోరం అధ్యక్షుడు ఫాదర్‌ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జాన్‌బాబు, జనరల్‌ సెక్రటరీ సాల్మన్‌ విజయ్‌రాజ్, క్రైస్తవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తిలో శనివారం క్రైస్తవులు రన్‌ ఫర్‌ జీసస్‌ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుత్తి ఆర్‌ఎస్‌లోని సీఎస్‌ఐ చర్చి వద్ద రన్‌ ఫర్‌ జీసస్‌ కార్యక్రమాన్ని రస్సెల్‌ కిరణ్, కో–ఆర్డినేటర్‌ వైపీ బాబు, విజయశేఖర్, ప్రతాప్, సునీల్, సుందర్‌ పాల్, నోయెల్‌ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ఏసు శిలువపై మరణించి తిరిగి లేచిన సందర్భాన్ని పురస్కరించుకుని రన్‌ ఫర్‌ జీసస్‌ కార్యక్రమాన్ని నిర్వహించామని పాస్టర్లు తెలిపారు. గుత్తి ఆర్‌ఎస్‌ సీఎస్‌ఐ చర్చి వద్ద నుంచి పట్టణంలోని సీఎస్‌ఐ చర్చి వరకూ రన్‌ ఫర్‌ జీసస్‌ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రైస్తవులు భక్తి గీతాలు ఆలపించారు.

హుండీ కానుకల లెక్కింపు

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని కొండమీద రాయుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవర కొండపై హుండీ కానుకలను శనివారం లెక్కించినట్లు ఈఓ సాకే రమేష్‌ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రూ.4,13,551 ఆదాయం వచ్చిందన్నారు. నగదును దేవస్థానం అకౌంట్‌లో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నారాయణస్వామి, చంద్రకాంత రావు, హనుమాన్‌ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.